క్లుప్తంగా

సీఆర్పీఎఫ్ బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు

కడెం: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంతోపాటు లింగాపూర్ గ్రామంలో గురువారం సీఆర్పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ సైదారావు, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు డబ్బు, మద్యం తదితర ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఖానాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం పాలకవర్గ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణ వాసులతోపాటు ఖానాపూర్ వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మున్సిపల్‌శాఖ తరఫున చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కావలి సంతోశ్, పరిమి సురేశ్, నాయిని సంతోశ్, షబ్బీర్‌పాషా, దయానంద్, రమేశ్, గంగనర్సయ్య, గంగాధర్, కమలాకర్, జహీర్ అహ్మద్, సలీంఖాన్, రవి, షౌకత్‌పాషా, జహీర్ ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో రెండో షిర్డీగా ప్రసిద్ధిచెందిన సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి కనిపించింది. ఉదయం గోపూజ, బాబాకు మంగళస్నానం, అలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై బాబాను దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

పరామర్శ

సోన్: సోన్ తాజా మాజీ ఉప సర్పంచ్ దాసరి రాజేశ్వర్ తండ్రి పోశెట్టి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు శంకర్, రమణగౌడ్, శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ డి.శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు పోశెట్టి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఓంప్రకాశ్ ఉన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్‌టౌన్: పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్ మామ ఇటీవల మృతిచెందాడు. జిల్లా కేంద్రంలోని రాంచందర్, కుటుంబీకులను బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గురువారం పరామర్శించారు. మొయినొద్దీన్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

లక్ష్మణచాంద: మండలంలోని బోరిగాంతండాలో మండల పశువైద్యుడు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమానులు పశువులకు గాలికుంటు నివారణ టీకాయి వేయించాలన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ దీపిక, సిబ్బంది రాజేశ్వర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయసాధనకు కృషి

ముధోల్: మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ముధోల్ బీసీ సంఘం అధ్యక్షుడు గుంజలోళ్ల నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి, మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు పాటుపడడం అభినందనీయమన్నారు. యువత మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని సూచించారు. బీసీ సంఘం పదాధికారులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రాణ సంకటం!



ప్రమాదకరంగా అంబుగామ రోడ్డు



కంకర తేలిన రాజాపూర్ రోడ్డు

- గుంతల రోడ్లు ప్రయాణ..పాట్లు
- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పనులు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు

కుంటాల: గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ. కోట్ల నిధులు వెచ్చిస్తున్నా.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా పనులు ముందుకు సాగడం లేదు. దీంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిలిచిన రోడ్ల పనులు

మండలంలోని అంబుగామ ఎత్తైనగుట్ట ప్రాంతంపై ఉంది. గ్రామానికి రోడ్డు సౌకర్యం కోసం గత 16 ఏళ్ల క్రితం 200 మంది గ్రామస్తులు గుట్టను తవ్వి శ్రమదానం చేశారు. అప్పట్లో ఐటీడీఏ నిధులు వెచ్చించి రోడ్డు వేశారు. తర్వాత రోడ్డంతా గుంతలమయంగా మారి నరకప్రాయంగా మారింది. ప్రభుత్వం ఎస్‌డీఎఫ్(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్) కింద రూ.1.50 కోట్లు వెచ్చించి నాలుగేళ్ల క్రితం ఓలా నుంచి అంబుగామ వరకు 6 కి.మీ దూరంతో తారు రోడ్డు కోసం నిధులు మంజూరు చేసింది. కురిసిన భారీవర్షాలకు ఒర్రెలపై నిర్మించిన వంతెనలు ప్రమాదకరంగా మారాయి. సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. మరో కాంట్రాక్టర్‌కు అధికారులు పనులు అప్పగించారు. మెదన్‌పూర్ నుంచి 2 కి.మీ మాత్రమే తారు రోడ్డు వేసి వదిలేశాడు. మరో 2 కి.మీ కంకర పోసి వదిలివేయడంతో ఇబ్బంది తప్పడం లేదు. బస్సు కూడా నడవకపోవడంతో విద్యార్థులు ఆటోల్లో పాఠశాలలకు వెళ్తున్నారు. అత్యవసర సమయాల్లో 108 వాహనం రాని పరిస్థితి. దీంతో వైద్యశాలలు, పాఠశాలలకు ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఐదేళ్లుగా పనులు నిలిచిపోవడంతో నానా తంటాలు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.

దుమ్ము లేస్తోంది

మండలంలోని ఓలా రోడ్డు నుంచి రాజాపూర్ తాండ 3 కి.మీ వరకు ప్రభుత్వం ఐటీడీఏ నిధులు రూ.1.16 కోట్లు క్రితం కేటాయించింది. ఏడాది క్రితం కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. రోడ్డంతా కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము లేస్తుంది. బైక్‌లు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. తరచూ వాహనాలు మొరాయిస్తూ టైర్లకు పంచర్లవుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న పట్టించుకోవడం లేదని తండా వాసులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుమ్ముతో ఇబ్బంది



మా తండాకు రోడ్డు కోసం నిధులు మంజూరయ్యాయంటే సంతోషపడ్డాం. కంకర వేసి వదిలివేయడంతో దుమ్ముతో ఇబ్బందిగా ఉంది. వెనుక వాహనం వెళ్లాలంటే భయమేస్తోంది. రోడ్డు పనులు ప్రారంభించాలి.
– చావాన్ దత్తు, రాజాపూర్ తాండ

పట్టించుకోవడం లేదు



ఐదేళ్లుగా రోడ్డు పనులు నిలిచిపోయాయి. అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రోగులు వైద్యశాలలకు, విద్యార్థులు పాఠశాలలకు ఆటోల్లో వెళ్లాల్సి వస్తుంది. రోడ్డంతా చెడిపోయింది. పనులు ప్రారంభించాలని చెప్పినా పట్టించుకోవడం లేదు.
– జాదవ్ గుణవంత్ రావు, అంబుగామ

చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వం రోడ్డు నిర్మాణాల కోసం నిధులు కేటాయించింది. కాంట్రాక్టర్లు మధ్యలో పనులు నిలిపివేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం.
– రఘువంశీ, పీఆర్, ఏఈ

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

దస్తురాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. పార్టీ అభ్యర్థి గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో ఎంపీపీ సింగరి కిషన్, జెడ్పీటీసీ సంతపురం శారద, దస్తురాబాద్, మల్లాపూర్ మాజీ సర్పంచులు నిమ్మతోట రాజమణి, భూమేష్, మండల బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కడం ఎంపీపీ ఆల్లెగాండర్, కాంగ్రెస్ యువజన సంఘం జిల్లా, మండల అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నాయకులు రమేశ్‌రావ్, శ్రీనివాస్, దయానంద్, శివయ్య, నాగరాజు, చుంచు వెంకన్న, రాజేశం, స్వామి, రాజేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్‌రూరల్: నర్సాపూర్ (జి) కేజీబీవీ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 20 మంది విద్యార్థులు అస్వస్థతకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కొట్టూరి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పకుండా గోప్యంగా ఉంచడం సరికాదన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సాయి చరణ్, కోకన్వీనర్ జాదవ్ నితిన్, నాయకులు గణేశ్, నితిన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న తహసీల్దార్ జానకి

లక్ష్మణచాంద: లింగమ్మ–రాజేశ్వర్‌రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని తహసీల్దార్ జానకి పేర్కొన్నారు. మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు ట్రస్టు ఆధ్వర్యంలో రూ.50 వేలు విలువ చేసే వస్తువులను గురువారం పంపిణీ చేశారు. పీచర వాసి అయిన హైదరాబాద్‌లో స్థిరపడిన మచ్చేందర్ రెడ్డి ఎర్ర లింగమ్మ–రాజేశ్వర్‌రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వీటిని అందించారు. పీచర ఉన్నత పాఠశాలలో గ్రంథాలయానికి 250 పుస్తకాలు, బీరువాతోపాటు 150 మధ్యాహ్న భోజన ప్లేట్లు, 10 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మచ్చేందర్‌రెడ్డిని పాఠశాల ఆధ్వర్యంలో సన్మానించారు. హెచ్ఎం సాయిప్రసాద్, గ్రామ విశ్రాంత ఉద్యోగులు లక్ష్మీరాజం, మురళీధర్ రెడ్డి, రాజారెడ్డి, గంగారెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



రాయపూర్‌కాండ్లీలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో గణేశ్



కడెం: కేంద్రాలను ప్రారంభిస్తున్న ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్

లోకేశ్వరం: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఏవో గణేశ్ సూచించారు. మండలంలోని గొడిసెరా, ధర్మోర, రాయపూర్‌కాండ్లీ గ్రామాల్లో డీసీఎమ్మెస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యం రూ.2203, బీ గ్రేడ్ రకానికి రూ.2183 ధర చెల్లిస్తారని తెలిపారు. రైతులు ధాన్యంలో తప్పతాలు లేకుండా చూడాలన్నారు. వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దత్తురాంపటేల్, సాహెందర్, నర్సయ్య, అసిబొద్దీన్ పటేల్, ఆంజనేయులు, మంద భాస్కర్, నాలం గంగాధర్ ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామంలో గురువారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిర్వాహకుడు ప్రవీణ్‌పాటిల్, రైతులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని జామ్ గ్రామంలో కొట్ల(బి) పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సీఈవో సలీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతుకు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతామన్నారు. జామ్ పెద్దూర్ వీడీసీ సభ్యులు, రైతులు, తదితరులు ఉన్నారు.

కడెం: మండలంలోని నర్సింగాపూర్, చిట్యాల్, లక్ష్మీసాగర్, ఎలగడప, లింగాపూర్, మద్దిపడగా, ధర్మాజీపేట్, కొండుకూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్‌రావు ప్రారంభించారు. పీఏసీఎస్ సీఈవో రాజేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం: వేసవి దృష్ట్యా ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పాత మద్దిపడగ గ్రామంలో ఉపాధి పనులను గురువారం పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. అనంతరం కొత్త మద్దిపడగ గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. తర్వాత లక్ష్మీసాగర్ పంచాయతీని సందర్శించారు. ఇందులో ఏపీవో జయదేవ్, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

పండుగను సామరస్యంగా జరుపుకోవాలి



ఇఫ్తార్‌లో పాల్గొన్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: పండుగను సామరస్యంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గురువారం ఈద్గా మైదానంలో ఎంఐఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్, మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్, ముస్లింలతో కలిసి ఉపవాస దీక్ష విరమించారు. శాంతియుత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

9న రాంజీగోండ్ వర్ధంతి

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాంజీగోండ్ విగ్రహం వద్ద ఈనెల 9న క్రాంతివీర్ రాంజీగోండ్ 164వ వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందని హీరాసుక జాగృతి సమితి జిల్లా అధ్యక్షుడు సిడాం రాంకిషన్ అన్నారు. గురువారం రాంజీగోండ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల హక్కుల కోసం రాంజీగోండ్ బ్రిటీష్ వారితో పోరాడి అమరుడయ్యాడని గుర్తు చేసుకున్నారు. అలాంటి మహనీయుడి వర్ధంతి, జయంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఆదివాసీలు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మధ్యాహ్నం 3.30 గంటలకు శివాజీ చౌక్ వద్ద



సాయంత్రం 7 గంటలకు..

భానుడు భగభగ

భానుడు భగభగమంటున్నాడు. జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఎండవేడిమికి జనం అల్లాడుతున్నారు. ఉదయం బయటకు వెళ్లినవారు 11 దాటితే ఇంటిబాట పడుతున్నారు. జిల్లాకేంద్రంలో గురువారం మధ్యాహ్న సమయంలో ప్రధాన చౌరస్తాలు, రోడ్లు నిర్మానుష్యంగా కనిపించగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

నర్సరీలకు చలువ పందిళ్లు

- మొక్కల రక్షణకు చర్యలు
- ప్రతీరోజు అధికారులు పర్యవేక్షణ



ధర్మోర చలువ పందిరిలో మొక్కలు

లోకేశ్వరం: హరితహారం కోసం గత ప్రభుత్వం ప్రతీ పంచాయతీకి నర్సరీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా నర్సరీల్లో మొక్కలకోసం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఎండవేడిమికి ఎండిపోకుండా అధికారులు నర్సరీలకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ బాధ్యతలను పంచాయతీలకే అప్పగించారు. ఇళ్ల రహదారుల పక్కన, చెరువు కట్టలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నాటేందుకు మొక్కలు పెంచుతున్నారు. మండలంలో 25 పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 11 వేల చొప్పున 3 లక్షల 25 వేల మొక్కలను పెంచుతున్నారు. వర్షాకాలంలో నాటేందుకు సిద్ధంగా ఉంచాలని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం



నర్సరీల్లో అన్నిరకాకల మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మొక్కలు వాడిపోకుండా చలువ పందిళ్ల ఏర్పాటు చేశాం. కూలీలతో కలుపు మొక్కలను తీయిస్తున్నాం. నీటి తడులు అందిస్తున్నాం. గతేడాది మిగిలిన మొక్కలను సిద్ధంగా ఉన్నాయి.
జగనాథ్, ఏపీవో, లోకేశ్వరం

ప్రణాళిక సిద్ధం చేశాం



మండలంలో హరితహారం కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తాం. అన్ని నర్సరీల్లో మొక్కలు నాటి నీరందించేలా చర్యలు తీసుకున్నాం. మొత్తం మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.
సోలమాన్ రాజ్, ఎంపీడీవో

కూలీలకు వసతులు కల్పిస్తాం

కుంటాల: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వసతులు కల్పిస్తామని ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. మండలంలోని లింబా(బి), లింబా(కె) గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. కూలీలకు నీడ కోసం చలువ పందిళ్ల ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి వసతితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. పంచాయతీ కార్యదర్శులు సుమన్, గంగాప్రసాద్, టీఏ మాధురి, ఎఫ్ఏ సాయి, దేవేందర్ తదితరులు ఉన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కుంటాల: మండలంలోని ఓలా, కుంటాల గ్రామాల్లో పనిప్రదేశంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు గురువారం పంపిణీ చేశారు. వేసవికాలంలో పాటించాల్సిన ఆరోగ్యసూత్రాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి రాజాబాపు ఎఫ్ఏ వాణి,ఆశా కార్యకర్తలుసంతోష, అనురాధ తదితరులు ఉన్నారు.

పక్షుల దాహార్తిని తీర్చండి

నిర్మల్‌ఖిల్లా: వేసవిలో పక్షుల దాహార్తిని తీర్చాలని పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేశ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో విద్యార్థులకు 'ప్రకృతితో స్నేహం- పక్షులకు సహాయం'పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థి తమ ఇళ్లలో, పెరట్లో నీటి తొట్టెలు, గింజల తొట్టెలు, బర్డ్ ఫీడర్లు, పక్షుల గూళ్లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల సీఈవో రాజు, ఏఈఓ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.అశోక్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

కుంటాల: ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించాలని ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కుంటాలలోని శాంతికేతన్ పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులు నాటిక రూపంలో ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఊంజాల సేవ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రవణనక్షత్రానికి పురస్కరించుకొని పూజారి నవీన్ ఆచార్యుల ఆధ్వర్యంలో గురువారం ఊంజాల సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, అమీర్‌శెట్టి సుజాత, అనంత్‌బాబు, రాజు, సౌమ్య, జయ, జగన్నాథం పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

ఖానాపూర్: మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ జన్మదినం పురష్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మాలమహానాడు ఆధ్వర్యంలో గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు దాసరి రాజన్న, నాయకులు రాసమల్ల అశోక్, నేత శ్యామ్, బేర తిరుమలేశ్, దూల్లె వెంకటేశ్, మద్దెల రాజేశ్, శేఖర్, నాగరాజు, నబిఖాన్ ఉన్నారు.